18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 21 అక్టోబర్ 2024 | పేజీలు 8




## నేడు జిల్లా కేంద్రంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

### జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు



**చిత్తూరుబ్యూరో, మేజర్‌న్యూస్:**

జిల్లా కేంద్రమైన చిత్తూరులో సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ వివిఎన్.మణికంఠ చందోలు తెలిపారు. అక్టోబర్ 21 స్థానిక పాత డిపిఓ కార్యాలయ మైదానంలో ఈ కార్యక్రమాన్ని పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉదయం 7.30 నుండి 9:30వరకు

మిగతా 2లో



## 11 రోజుల పాటు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

### జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు-2024ను సోమవారం నుండి ప్రారంభిస్తున్నామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా వ్యాప్తంగా 11 రోజుల పాటు అక్టోబర్ 21 నుండి 31వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ ఈరోజు తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలిపారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో ప్రశాంత వాతావరణం ఉంటేనే అభివృద్ధి సాధ్యం,

మిగతా 8లో

## ముసురు ముంచేసింది!

- భారీ స్థాయిలో విజృంభించిన తెగుళ్లు
- టమోటా రైతులకు శాపంగా మారిన వర్షం
- తీవ్రంగా నష్టపోయిన రైతాంగం
- సకాలంలో అందుబాటులో లేని ఉద్యానవన శాఖాధికారి



వివరాలు 5లో...



## నేడు జిల్లా కేంద్రంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ .భీమారావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాల్గొన్న ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్య అతిథులకు ఆహ్వానం అలాగే పోలీసుల గౌరవ వందనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసు అమరవీరుల స్తూపానికి అతిధుల చేతుల మీదుగా పుష్పాంజలి, అనంతరం మైదానంలో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథులు ప్రసంగం అనంతరం పోలీసు శేఖర్ గౌరవ వందనం తో కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరుగుతుందని ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు.

## ఆటో మొబైల్ రంగం ఏర్పాటు చేయాలి

### ఆటో మెకానికల్ ఇంజినీరింగ్ వెల్ఫర్ యూనియన్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో మెకానికల్ షెడ్లు. ఇంజినీరింగ్ వర్క్‌షాప్. గ్యాస్ వెల్డర్, ట్రాక్టర్ ట్రాక్కులు తయారుకు. స్పేర్‌పార్ట్స్ ఎంతో కాలంగా సొంత భవనాలు లేక ఇబ్బందులుకు గురి అవుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక ఆటో మొబైల్ నగర్ ఏర్పాటు చేయాలి అని కోరారు. ఈ సమావేశంలో ప్రెసిడెంట్ గోపి నాయుడు వైస్ ప్రెసిడెంట్. మోహన్ గౌడ్, సెక్రటరీ మునిగోపాల్, జాయింట్ సెక్రటరీ సాధిక్ బేగ్. ట్రజర్ మణి. రవి నాయుడు. తిరుపాల్ రెడ్డి చెంగల్ రాయులు మీర్జా బేగ్. మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అంకమ్మ దేవత సేవలో జనసేన పార్టీ ఇంచార్జ్ వినుత

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం చెర్లోపల్లి పల్లి గ్రామం అంకమ్మ తల్లి జాతర సందర్భంగా శ్రీకాళహస్తి నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జి వినుత కోటా. వీరమహిళలు. నాయకులు గ్రామస్థులు ఆహ్వానం మేరకు హాజరై. ప్రత్యేక పూజల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రెవెన్యూ రికార్డులను ఫోర్జరీ కేసులో వ్యక్తి అరెస్ట్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఫోర్జరీ సంతకాలతో రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో భూములను రిజిస్ట్రేషన్ చేపించుకున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు కార్వేటి నగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతప్ప ఆదివారం తెలిపారు. సిఐ కథనం మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండలం గంటా వారి పల్లి గ్రామానికి చెందిన పుల్లారెడ్డి, వెదురుకుప్పం రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి 66 సెంట్లు భూమిని ఫోర్జరీ సంతకాలతో పాకాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేపించుకున్న విషయంపై వెదురుకుప్పం తహసిల్దారు ఫిర్యాదు మేరకు పుల్లారెడ్డిపై కేసు నమోదు చేసి అతనిని బ్రాహ్మణపల్లి సమీపంలోని చంద్రగిరి రోడ్డులో శనివారం రాత్రి అరెస్టు చేసినట్లు తెలిపారు. పుల్లారెడ్డితో పాటు అతని కుమారుడు జయచంద్రరెడ్డి యొక్క ల్యాప్టాప్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటసుబ్బయ్య, పోలీసులు పాల్గొన్నారు.



## పట్టణంలో స్కూల్ గేమ్స్ ప్రారంభం

### ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆర్‌పిబిఎస్ జెడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ డిస్టిక్ జూడో ఛాంపియన్షిప్ క్రీడా పోటీలను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్. శాప్ చైర్మన్ రవికుమార్. తెలుగుదేశం నేత బొల్లినేని జగన్నాథం నాయుడులు పాల్గొన్నారు.



## తొట్టంబేడు మండలంలో సమస్యలు పరిష్కరించండి

### కలవగుంట భరత్ రెడ్డి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని ప్రముఖ సంఘ సేవకులు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం జరగనున్న ప్రజా సమస్యలు పరిష్కార వేదికకు హాజరవుతున్న ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఈ సమస్యలు పరిశీలించాలని కలవగుంట భరత్ రెడ్డి కోరారు. గుండేలిగుంట నుంచి కాసరం వరకు ఆర్ అండ్ బి రోడ్డు అద్వానంగా ఉందని. లింగమనాయుడు పల్లి పంచాయతీకి చెందిన దొమ్మరమిట్ట గ్రామానికి వెళ్లే రహదారి. చోడవరం హరిజనవాడకు వెళ్లే రోడ్డు దారుణంగా ఉందన్నారు. ఈ రోడ్లు వెంటనే మరమ్మతులు చేయించాలని ఆయన కోరారు. పంచాయతీల్లో పారిశుద్ధం అధ్వానంగా ఉందని. పారిశుద్ధ్యం మెరుగుపడేలా అధికారులకు ఆదేశించాలన్నారు. పలు గ్రామాల్లో కుక్కలు అధికంగా ఉన్నాయని. వాటి సమస్యను పరిష్కరించాలన్నారు. వారానికి ఒకసారైనా గ్రామాలలో దోమలు మందు కొట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ. ఇరిగేషన్ సంబంధించిన చెరువులు. కాలువలు అధ్వానంగా ఉన్నాయని. వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని కలవగుంట భరత్ రెడ్డి కోరారు. గత ప్రభుత్వంలో నాడు-నేడు పథకం కింద పాఠశాలల పనులు పూర్తి కాలేదన్నారు. వాటిని త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రాంబట్లపల్లి గ్రామానికి చెందిన పాఠశాల పడిపోయే స్థితిలో ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పాఠశాల మంజూరు చేయించామని. ఇందులో సగం పనులు మాత్రమే పూర్తి చేశారన్నారున. మిగిలిన పనులు పూర్తి చేయడానికి అప్పటి ప్రభుత్వం నిధులు విడుదల చేయక పోవడంతో అర్ధంతరంగా పనులు ఆగి పోయాయని భరత్ రెడ్డి పేర్కొన్నారు. నిదులు విడుదల చేయించి ఈ పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా మండలంలోని అన్ని పాఠశాలల పనులు పూర్తిచేయించాలని విజ్ఞప్తి చేశారు. ఇక మండలంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షం పడితే కారాకొల్లు గ్రామానికి రాకపోకలు ఆగిపోతున్నాయని. ఈ వాగుపై వంతెన నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తంగేళ్లపాలెం పంచాయతీలోని గౌడు మాలకు గ్రామానికి వెళ్లాలంటే సరైన దారి లేదని. ఆ గ్రామానికి దారి వేయించాలని కలవగుంట భరత్ రెడ్డి కోరారు.

మండలంలో పలు గ్రామాల్లో అతి పురాతమైన శివాలయాలు పాడిబడిపోయి పూజలకు నోచుకోకుండా ఉన్నాయని. వాటిని శ్రీకాళహస్తి గుడి దత్తత తీసుకొని మరమ్మతులు చేయించాలని కోరారు. మండల కార్యాలయంలో రెవెన్యూ, పంచాయతీరాజ్. వెలుగు. ఉపాధి హామీ కార్యాలయాలు ఉన్నాయని. వీటికోసం గ్రామాల నుంచి ప్రజలు నిత్యం వస్తుంటారని. వీటికి ప్రత్యే భవనాలు నిర్మించి సమస్య త్వరగా పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. కల్లిపూడి గ్రామానికి చెందిన స్మశానానికి వెళ్లాలంటే రోడ్డు సరిగా లేదని. తెలుగంగపై ఒక చిన్న బ్రిడ్జిని నిర్మించాలన్నారు. మండలంలో పలు గ్రామాలకు స్మశానానికి దారి లేక చాలా ఇబ్బంది పడుతున్నారని. ఆ గ్రామాలు ఇబ్బందులు లేకుండా స్మశానాలకు దారి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయిని గాయత్రీదేవికి డాక్టరేట్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** గుడిపాల మండలం చిత్తపార జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్‌గా పనిచేస్తున్న కరణం గాయత్రీ దేవి డాక్టరేట్ సాధించింది. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ ఇంగ్లీష్ ప్రొఫెసర్ డాక్టర్ పి.హరి పద్మరాణి పర్యవేక్షణలో " రీడింగ్ గ్రేడెడ్ మెటీరియల్స్ ఇన్ ఇంగ్లీష్ – ఏ కేస్ స్టడీ ఆఫ్ చాలెంజస్ ఫేస్డ్ బై గవర్నమెంట్ స్కూల్ చిల్డ్రన్ అట్ ది సెకండరీ లెవెల్ ఇన్ ఆంధ్రప్రదేశ్" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఉపాధ్యాయిని గాయత్రీదేవికి డాక్టరేట్ లభించింది. ఫిలాసఫీ ఆఫ్ డాక్టరేట్ ( పీహెచ్ డి) కోసం నిర్వహించిన రీసెట్ ప్రవేశ పరీక్ష లోనూ గాయత్రిదేవి ఉత్తమ ప్రతిభ చాటి మొదటి ర్యాంకుతో అడ్మిషన్ పొందారు. ఓవైపు ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూనే మరో వైపు తన పరిశోధనలను పూర్తి చేసి త్వరలో జరగనున్న యూనివర్సిటీ స్నాతకోత్సవంలో డాక్టరేట్ అందుకోనున్నారు.



కాగా డాక్టరేట్ సాధించిన గాయత్రీదేవిని శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయ ఆంగ్ల విభాగం ప్రొఫెసర్, రీసెర్చ్ సూపర్వైజర్ డాక్టర్ హరిపద్మరాణి, ఆంగ్ల విభాగం ప్రొఫెసర్లు, చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారి దేవరాజులు, చిత్తూరు డివైఈవో చంద్రశేఖర్, గుడిపాల ఎంఈఓ – 1 హసన్ భాష, ఎంఈఓ – 2 గణపతి, చిత్తపార జిల్లా ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు ఎంఆర్ శరవణ, సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

## ముచ్చివోలు నూతన వధూవరులకు ఆశీర్వాదం

### వైసీపీ మహిళ నేత బియ్యపు పవిత్ర రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

మండలంలోని ముచ్చివోలు మాజీ సర్పంచ్ దండి రాఘవయ్య తమ్ముడి కుమారుడు పృధ్విరాజ్, వేథిప్య వివాహ రిసెప్షన్‌కు మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జి.శ్రీనివాసులురెడ్డి, పుల్లూరు తిరుమలరెడ్డి, పుల్లూరు గురునాథన్ రెడ్డి, వైయ్యాల మనోహర్ రెడ్డి, కుక్క శ్రీనివాసులురెడ్డి, పుల్లూరు శివకుమార్ రెడ్డి, సురేషురెడ్డి, ఎం.బాలసుబ్రమణ్యంరెడ్డి, ఎం.శ్రీనివాసులురెడ్డి. ఎం.నవీన్ కుమార్ రెడ్డి, బిల్లు వెంకట్ యాదవ్. ఏ మురుగయ్య. కే గురునాథన్ యాదవ్. ఎం సురేష్ రెడ్డి. ముచ్చివోలు నరసింహారెడ్డి. సర్పంచ్ మైలేరు గంగయ్య. ఎం సుధాకర్. ఎం జనార్ధన్. ఎం బాబు. ఎం వెంకట రామయ్య. ఎం శేఖరయ్యా. బి.అమర్నాథ్ రెడ్డి. కే సునీలు. వెంకయ్య. బి ఉదయ్ కుమార్ రెడ్డి. మద్దిల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లా శ్రీనివాస్‌తో టీడీపీ నేత చెంచయ్యనాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పల్లశ్రీనివాస్ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుని మర్యాద పూర్వ కంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు కలిశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్రీడారంగంలో ఉన్నత స్థాయికి అధిరోహించాలి :బొల్లినేని

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్పీ బీఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆది వారం అండర్-17 జూడో పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, సేవ తత్పరుడు టిడిపి సీనియర్ నాయకులు బొల్లినేని జగన్నాథం నాయుడు జ్యోతిప్రజ్వలన చేశారు. బొల్లినేని మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడా రంగంలో కూడా ఉన్నత స్థాయికి అధిరోహించవచ్చని ఆయన తెలియజేశారు. అదేవిధంగా జూడో పోటీల్లోనూ రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను అభినందించారు.



# ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అల్పాహారం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న మహిళలకు ఆదివారం ఉదయం అల్పాహారాన్ని పలమ నేరు పట్టణానికి చెందిన సేవా కార్య కర్త పగడాల మధుమోహన్ రావుఅందిం చారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు తీసుకుంటున్న వారికి తాను అల్పాహారాన్ని అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంకను ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా చేపడతానన్నారు. తన లాగానే మరి కొంతమంది ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుం టుందని ఆయన కోరారు.



# కార్తీక వనఉత్సవాలు సూళ్లూరుపేటలో నిర్వహించాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో తిరుపతి జిల్లా గౌడ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు వెంకట మణి బాబు అధ్యక్షుడు ఆధ్వర్యంలో జరిగింది. కార్తీక వనవోత్సవాలు గురించి చర్చ జరిగింది. జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకున్న తర్వాత మొట్ట మొదటి సారిగా శ్రీకాళహస్తిలో కార్యవర్గ సమావేశం శ్రీకాళహస్తి కార్యవర్గ సమావేశం అందరూ కలిసి వనవోత్సవాలు సూళ్లూరుపేటలో జరపాలని నిర్ణయించారు.



# శ్రీకాళహస్తి బ్యాడ్మింటన్ స్టేడియం పరిశీలన

**శాఫ్ చైర్మన్ రవి నాయుడు, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**పట్టణ శాప్ ఆధ్వర్యంలో నిర్మించిన ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియం ఇతరఆటలు సామాగ్రిని శాప్ చైర్మన్ రవి నాయుడుతో కలిసి బొజ్జల సుధీర్ రెడ్డి పరిశీలించారు. కొద్ది రోజుల్లో నేను దీనిని బాగు చేసి మనుగడలోకి తీసు కొచ్చి నేను కూడా ఉదయం వచ్చి స్పోర్ట్స్‌లో పాల్గొంటా నని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఆవును వధించిన కేసులో ఇద్దరు అరెస్టు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలం దిగువ గేరికిదల గ్రామానికి చెందిన హరిబాబు కార్వేటినగరం మండల రేజర్ ఫారెస్ట్‌లో పశు వులను మేతకు వదిలిపెట్టగా వడమాలపేట మండలం ఎస్బిఆర్.పురం హరిజనవాడకు చెందిన సూర్యతరుణ్, ఎగువగులూరుకి చెందిన లవకుమార్, హేమాద్రిలు హరిబాబు ఆవులను దొంగిలించి ఆవును వధించి విడి భాగాలను ఆటోలో తరలిస్తుండగా ఆవుని వెతుకుతున్న చుట్టుపక్కల వారు చూసి పారిపోతున్నారని ఇచ్చిన సమా చారం మేరకు స్థానిక ఎస్సై రాజకుమార్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. ఆవులను దొంగిలించి పశు వులను వధించి వెక్కిరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.




# ఘనంగా ద్రావిడ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం



**గుడుపల్లి, మేజర్‌న్యూస్:** ద్రావిడ విశ్వవిద్యాలయ 27వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్ మరియు విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్, ఆచార్య ఎం.దొరస్వామి, రిజిస్టార్ వి.కిరణ్ కుమార్ పాల్గొన్నారు. నందమూరి తారక రామారావు విగ్ర హానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత వర్సిటీ కందుకూరి వీరేశలింగం పంతులు ఆడిటోరియంలో జరిగిన సభలో ముఖ్యఅతిథి కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అదే విధంగా యూనివర్సిటీ అభివృద్ధికి సీఎం నారా చంద్రబాబునాయుడు కూడా ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. వర్సిటీని ప్రక్షాళన చేసేందు కు తెదేపా ప్రభుత్వం నడుం బిగించిందని, దేశంలో ద్రావిడ విశ్వ విద్యాలయానికి ప్రత్యేక స్థానం ఉందని, యూనివర్సిటీని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఉద్యోగి కష్టపడి పని చేయాలన్నారు. వర్సిటీలో కింది స్థాయి నుంచి పైస్థాయి దాకా అందరూ కలిసికట్టుగా ఒకే తాటిపై వర్సిటీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఎన్టీఆర్ ఎంతో ఉన్న తాశయంతో ఏర్పాటు చేసిన యూనివర్సిటీని అభివృద్ధి చేసి ఆయన ఏర్పాటుచేసిన ఉద్దేశానికి న్యాయం చేయాలన్నారు. మరో ముఖ్య అతిథి పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ విశ్వవిద్యాలయం కుప్పం నందు స్థాపించడానికి చేసిన కృషి గురించి వివరించారు. కడ పీడీ వికాస్‌మరమ్మత్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఎలా చదువుకోవాలి సమాజం పట్ల ఎలా నిబద్ధతతో ఉండాలో విశ్వవిద్యాల యం నుంచి నేర్చుకోవాలన్నారు. అదేవిధంగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి గురించి వివరి స్తూ విశ్వవిద్యాలయ ముందు ఐదేళ్లు ఎలా అభివృద్ధి చేయాలో ప్రణా ళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు, ఉద్యోగస్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**నూతన భవనాలు ప్రారంభం...** ఈ వ్యవస్థాప దినోత్సవం పురస్కరించుకొని విశ్వవిద్యాలయం నందు నూతనంగా నిర్మించబడిన క్లాస్ రూమ్స్‌ను కంచర్ల శ్రీకాంత్, పిఎస్ మునిరత్నం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య దొరస్వామి ప్రారంభించడం జరిగింది.




# విద్యారంగ ఉద్యమంలో ఏఐఎస్‌ఎఫ్‌దే ఘనచరిత్ర



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యా రంగంలో అఖిల భారత విద్యార్థి సమైక్య అజీరామమైన పోరాటాలు నిర్వహించి అనేక సమస్యల పరిష్కారానికి విరోచిత ఉద్యమాలు నిర్వహించిన ఘన చరిత్ర ఏఐఎస్‌ఎఫ్ దని ఏఐఎస్‌ఎఫ్ మాజీ నేత సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ విద్యార్థి ఉద్యమ నాయకుల ఆత్మీయ సమావేశం ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.శివారెడ్డి అధ్యక్షతన బైరాగి పట్టెడలోని గంధమనేని శివయ్య కృష్ణారెడ్డి భవన్‌లో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఏఐఎస్‌ఎఫ్ మాజీ నేత, సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ పాల్గొని మాట్లాడారు. ఎక్కడున్నా మనందరం సమాజ ఉద్ధరణకు పనిచేయాలని సూచించారు. ఉద్యమ దశలో జరిగిన అరెస్టులు లాఠీ చార్జీలు, జైలు శిక్షలు తదితర గత స్మృతులను నెమరేసుకున్నారు. మనందరం నేడు ఒకే వేదికపై కలవ డం ఎంతో ఆనందంగా ఉందని విచ్చేసిన ఆత్మీయులు తమ అనుభవా లను పంచుకున్నారు. అనంతరం నవంబర్ 27-30 విజయ నగరంలో జరిగే ఏఐఎస్‌ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల చేసి ఉద్యమ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జాతీయ నాయకులు గుజ్జల ఈశ్వరయ్య,, ఎ.రామానాయుడు, బోసు గాని లక్ష్మయ్య, మాజీ జాయింట్ కలెక్టర్ ఎన్.ఈశ్వరయ్య, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ప్రొ.కె.రాజశేఖర్ ప్రొ. కె.వి.రమణ, విశ్వనాథరెడ్డి, మోహన్ కుమార్, మంజునాథ్, సోంప్రకాష్, కోట పురుషోత్తం విజయభాస్కర్, రాజారెడ్డి, నాగరాణి, డా.కాటమరాజు సుబ్రహ్మణ్యం, డా.రంజిత్, డా.ఆదిశేషు, డా.బలరాం, డా.తిమ్మప్ప, డా.మురళీమోహన్, రత్నం, అక్కులప్పనాయక్, శశి కుమార్, వెంకటేష్, నాగరాజు, మురళి, మునిరత్నం, శంకర్ నాయక్, విశ్వనాథ్, బండి చలపతి, ఉదయ్ కుమార్, నవీన్ కుమార్, ప్రవీణ్ కుమార్, హరికృష్ణ పాల్గొన్నారు.

# ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో కరెంట్ చార్జీలు పెంచి, స్మార్ట్ మీటర్లు పెడితే పోరాటం తప్పదు

**సీపీఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి**
**ఎస్.నాగరాజు హెచ్చరిక**

**పలమనేరు, మేజర్‌న్యూస్:**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పలమనేరు నియోజకవర్గం ముఖ్యులతో సమావేశం జరిగింది. సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు పలమనేరు నియో జకవర్గం మాజీకార్యదర్శి సి.చెన్నకేశవులు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం కొత్తగా అధికారంలోకి వచ్చిన నూతన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి బిజెపి జనసేన కూటమి నాయకులు మేము అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచబోమని ప్రజలపై భారాన్ని మోపమని చెప్పినటువంటి కూటమి పార్టీలు అధికారం లో వచ్చినా వెంటనే ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై 8114 కోట్ల రూపాయలు విద్యుత్తు వినియోగదారులపై భారాన్ని మోపడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పటికే ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో 1.23పైసలు వసూలు చేస్తు న్నారని 1.27పైసలు వసూలు చేయడానికి ప్రయత్నాలు జరుగు తున్నదని ఈ విధా నాన్ని ఉపసంహరిం చు కోవాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లకు వ్యతి రేకమని చెప్పిన కూటమి పార్టీలు ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే మోడీ ప్రభుత్వానికి తలవగి హిందుజా కంపెనీకి అంబానీ రూ.1,234కోట్లు దోచి పెట్టడానికి చూస్తున్నదని తీవ్రంగా విమర్శిం చారు. దీనివలన రైతులకు విద్యుత్తు వినియో గదారులు అధిక భారాన్ని మోయవలసి వస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక పథకాన్ని ప్రవేశపెడతామని చెప్పి ప్రస్తుతం ఇసుక దొరకపోవడానికి ఇసుక రేటు పెరగడానికి అధికార పార్టీ ఎమ్మెల్యేల కారణమని దుయ్య పెట్టారు. కొంత మంది ఎమ్మెల్యేల తీరు వలన ప్రజల్లో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని తెలిపారు. అర్హత కలిగిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుపేదలకు పార్టీలక తీతంగా గ్రామాల్లో 3 సెంట్లు పట్టణాల్లో 2 సెట్లు ఇంటి స్థలం మంజూరు చేసి నిర్మా ణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ట్రూ ఆఫ్ ఛార్జీల పేరుతో కరెంట్ ఛార్జీలు పెంచి విద్యుత్ వినియోగదారులపై భారాన్ని మోపితే ఉద్యమం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో పార్టీ కౌన్సిల్ సభ్యులు రామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో కిటకిటలాడిన బోయకొండ



చౌడేపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ నుదర్శిం చుకోవడానికి ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఉదయం 6 గంటలకు బారులు తీరి అమ్మవారిని దర్శించు కోవడానికి మొక్కులు తీర్చుకోవడానికి ముడు పులతో క్యూలైన్లను మహిళలు నిండినది. ఆదివారం సెలవు రోజు కావడం తో విద్యార్థులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో అలంకరించారు. భక్తులకు ఏ ఇబ్బంది కలగకుండా ఆలయ ఈవో ఏకాంబరం తాగునీరు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పెదబోగము చిన్న బోగం సమర్పించే ప్రదేశాన్ని కార్యనిర్వాహణ అధికారి ఏకాంబరం సందర్శించారు. పుంగనూరు రూలర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంభూపాల్ తన సిబ్బందితో అమ్మవారిని దర్శించుకొని, కొండపైన ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. అర్చకులు గంగిరెడ్డి, కృష్ణప్ప, సుధాకర్, రాము, చిన్న గంగిరెడ్డి ఆలయ సిబ్బంది రామనాథం, వీరకుమార్, మణి, కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి సురేందర్ రెడ్డి సూరి, తాతయ్య పాల్గొన్నారు.







# గ్రామాభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

## - ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

**గుడిపాల, మేజర్ న్యూస్:** గ్రామ అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆదివారం గుడిపాల మండలంలోని పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రామాలను అభివృద్ధి చేయడానికి పల్లె పండుగ కార్యక్రమాన్ని ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా అన్ని పంచాయతీలలో నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. గుడిపాల మండలంలో మంజూరైన సుమారు 6 కోట్ల రూపాయలు విలువ70 లక్షలు విలువ చేసే పనులకు గాను శంకుస్థాపన చేశారు. నారగల్లు కొత్తకోటలో సిమెంటు రోడ్డు నిర్మాణం, 197 రామాపురంలో స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం, నంగమంగళం వెలురాం బట్టి గ్రామంలో బీటి రోడ్డు నిర్మాణం, పానాటూరు వద్ద బిటి రోడ్డు నిర్మాణానికి, 189 కొత్తపల్లిలోని కిలారి పల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి, రామాభద్రాపురంలో సీసీ రోడ్డు మరియు కల్వర్టు నిర్మాణం, బసవాపల్లిలోని గుర్రాలమిట్టలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు లాంఛనంగా శంకుస్థాపన చేశామన్నారు. ఇచ్చిన హామీలన్నీ సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివరాజ్, తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి లతోపాటు మాజీ జెడ్పిటిసి పాల్గొన్నారు. 26వ తేదీ నుండి నిర్వహించే తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ 100 రూపాయలతో పార్టీ సభ్యత్వం నమోదు చేసుకుని 5 లక్షల వరకూ ప్రమాద భీమా ప్రయోజనాలును మరియు మట్టి ఖర్చులకి తక్షణ సాయంగా 10వేల రూపాయలను పొందవచ్చని ఇలాంటి బృహత్తర కార్యక్రమం చేపడుతున్న పార్టీ దేశంలో ఎక్కడా లేదు అని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు, టిడిపి మండల అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు , టిడిపి సీనియర్ నాయకులు బాలాజి నాయుడు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల హేమాద్రి నాయుడు, మాజీ జడ్పీటీసీ సుమతీ మురళీ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు రూప్ కుమార్, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమం రద్దు : చిత్తూరు ఎస్పీ

**చిత్తూరు క్రైమ్, మేజర్ న్యూస్:** నేడు జరగవలసిన ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వల్ల మంగళవారం అనగా ఈ నెల 22వ తేదీ కి అనగా మంగళవారం కు మార్చడం జరిగిందని, ఈ విషయాన్ని గమనించి, తమ సమస్యలను తెలియజేయడానికి మంగళవారం ఉదయం 10:30 గంటలకు చిత్తూరు ఓల్డ్ డిపిఓ కు రావాలని చిత్తూరు ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.



## నేను రేటింగ్‌ల కోసం పని చేయను

# ప్రజల గుండెల్లో నిలవడానికి పనిచేస్తా

## - ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తపల్లిమిట్ట గుండాల మిట్టలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా నూతనంగా వేసిన సి సి రోడ్డును జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి ం థామస్ ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని ఎన్నో ప్రాంతాలు ఉన్నాయని అనేక గ్రామాల్లో రహదారి సదుపా యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని , అభివృద్ధి చేయ డానికి తెలుగుదేశం ప్రభుత్వం ఈ పల్లె పండుగ కార్యక్రమాన్ని మొ దట విడతగా నిర్వహిస్తోందని, ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి 120 రోజుల్లోనే ప్రజలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నా రు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి అప్పుల ఊబి లోకి నెట్టిందని అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసి తదుపరి కార్యాచరణలో నియోజకవర్గ ప్రజలకు మేలు జరిగేలా చేస్తా నని తెలిపారు నిరుద్యోగ నిర్మూలన కోసం నియోజకవర్గంలో నూతనంగా పరిశ్రమను తీసుకొని వచ్చి నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తానని తెలిపారు ఇప్పటికే అయిదారు కంపెనీలు తో సమావేశమై ఏఏ ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టడానికి అవకాశం ఉంటుందో స్థలా లు సేకరణకై ఎమ్మార్వోలకు తెలియజేసి ఉన్నామని తెలిపారు పత్రిక ఛానల్ కూడా కొంత నిజాయితీగా రాస్తే బాగుంటుందని నేను ఎప్పు డు పత్రికల్లో వచ్చే రేటింగ్ కోసం పనిచేయడం లేదని ప్రజల గుం డెల్లో చిరస్థాయిగా నిలవడానికి పనిచేస్తున్నానని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను త్వరలోనే ఒక్కొ క్కటిగా పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పొన్నా యుగం ధర్, మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు జిల్లా నాయ కులు గుండయ్య కుప్పయ్య కాంట్రాక్టర్లు గిరినాయుడు గురునాథం స్థానిక సర్పంచ్ డివి డిల్లయ్య ఎమ్మార్వో లోకనాథం పిలై ఎంపీడీవో మోహన్‌మురళి నాయకులు సతీష్, జీవన్‌కుమార్, నాగరాజు కుమా ర్, కేఎం రవి అధికారులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.






# ఉచిత ఇసుక ను సద్వినియోగం చేసుకోండి....

## - ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్



**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు ఉచితంగా ఇసుక తీసు కోవచ్చునన్ని, ఎలాంటి రుసుం కట్టొద్దని ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. ఆదివారం మండలం మొలగనూరు గ్రామంలోని శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. కోట మండలం దొరువుకట్ట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిల్లకూరు దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వేద పండితుల మంత్రోచారణ నడుమ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎలక్షన్‌లో ఉచిత ఇసుక హామీ మేరకు ప్రతి ఒక్కరు ఉచితంగా ఇసుకను తీసుకొని వెళ్ళు వచ్చునని, ఎలక్షన్లో చెప్పిన విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేశారన్నారు. అదేవిధంగా మద్యం ఎమ్మార్పీ రేట్లుకే అమ్మాలని మద్యం షాపు వారికి తెలియజేశారు, మండలంలోని గొర్రెలు షెడ్యూలు మంజూరయ్యాని వచ్చినవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఇసుకను తీసుకునే వెళ్లేవారు వాహనాలను పోలీసులు ఆపరాదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఎలక్షన్‌లో చెప్పిన విధంగా చంద్రబాబు నాయుడు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి, చిల్లకూరు దశరథ రామిరెడ్డి, దువ్వూరు మధుసూదన్ రెడ్డి, సర్వోత్తమ రెడ్డి, పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, దువ్వూరు జనార్దన్ రెడ్డి, నెల్లూరు సుధాకర్ రెడ్డి, అన్నమేటి చంద్రయ్య, బత్తెన ప్రమీల, రమణారెడ్డి, తీపలపూడి రమణయ్య, ఏం బేటి పోలయ్య, తిరుమూరు శ్రీనివాస్ రెడ్డి, కాంచన్, గోపి నాయుడు, కోట వాకాడు మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముసురు ముంచేసింది!

- భారీ స్థాయిలో విజృంభించిన తెగుళ్లు..
- టమోటా రైతులకు శాపంగా మారిన వర్షం..
- తీవ్రంగా నష్టపోయిన రైతాంగం...
- సకాలంలో అందుబాటులో లేని ఉద్యాన శాఖ అధికారి...

తుఫాను ప్రభావం వర్షాలు కురిశాయి...వాతావరణం తడి బారింది.... ముసురు ముంచేసింది...తెగుళ్లు విజృంభించాయి... టమోటా రైతులను కోలుకోలేని దెబ్బతీశాయి.. పంట పూర్తిగా నష్టపోయింది... రైతుకు కష్టాన్ని మిగిల్చింది... నివారణ చర్యలు పట్టని ఉద్యాన శాఖ అధికారి నిర్లక్ష్యం...టమోటా రైతు నిలువునా మునిగి పోయారు.

వి.కోట మండలంలో తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలు టమోటా రైతుకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. ప్రస్తుతం టమోటా ధరలు ఆశా జనకంగా ఉన్నాయి.16 కిలోల బాక్స్ ధర 800 నుండి 1000 రూపాయలు పలుకుతున్నాయి. టమోటా తోటలు వివిధ దశలలో ఉన్నాయి. తుఫాను ప్రభావంతో వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. రాత్రి,పగలు తేడా లేకుండా వర్షాలు కురవడంతో వాతావరణంలో తేమశాతం పెరిగింది.



ఇది తెగుళ్ల ఆవాసానికి అనుకూలమైనది. దీంతో తెగుళ్ల విజృంభించాయి. ఆకులు నల్ల బారిపోయాయి. పూర్తిగా మాడిపోతున్నాయి. నేల రాలిపోయి ఈనెలు మాత్రమే మిగిలి ఉన్నాయి.కిరణజన్య సంయోగ క్రియకు ఆటంకంగా మారడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. కోత దశలో తోట వర్షం ముందు ఆరోగ్యకరంగా ఉండి..వర్షం అనంతరం నాలుగు రోజులకే భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి.ఆకులు కుళ్లిపోయి రాలిపోతున్నాయి. కాయలు మాత్రమే దర్శనమిస్తున్నాయి.నాణ్యత లోపించి పగుళ్లు ఏర్పడుతున్నాయి.చెట్టు నుండి రాలిపోతున్నాయి.ఏమి చేయాలో తెలియక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.ఒక పక్క వర్షం కురిసింది అన్న సంతో షం మరోపక్క పంట పాడైపోయిందన్న క్షోభ రైతులను వెంటాడుతోంది. ఎకరం టమోటా సాగుకు సుమారు రూ. 1లక్షకు పైగా ఖర్చు అవుతుంది. పక్షం రోజులు ముందు వర్షం లేకపోవడంతో పొడి వాతావరణం,వడగల్పులు వీయడంతో ఓ రకమైన తెగుళ్లు రైతులను ముప్పతిప్పులు పెట్టాయి. పురుగు మందులు ఘాటెక్కించిన ఫలితం లేకపోయింది.వేల రూపాయలు ససరక్షణకు పెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది.వర్షాలు కురిసిన అనంతరం మరో రకం తెగుళ్లు రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. మార్కెట్లో ధరలు ఆశజనకంగా ఉన్న తరుణంలో వర్షం టమోటా రైతులు తీవ్రంగా ముంచేసిందని వారు వాపోతున్నారు.పెట్టుబడులు తీరి అప్పుల నుంచి గట్టెక్క లన్న టమోటా రైతు ఆశలను వర్షం ముంచేసింది. టమోటా రైతులను తీవ్రంగా దెబ్బతీసింది. ముందస్తుగా సకాలంలో రైతులను అప్రమత్తం చేసి తెగుళ్ళ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ఉసెత్తని ఉద్యాన శాఖ అధికారి నిర్లక్ష్యం టమోటా రైతుకు శాపంగా మారింది.తుఫాను మూలంగా వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకోవడంతో టమోటా తోటలపై తీవ్ర ప్రభావం చూపాయి. ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**- వి.కోట, మేజర్‌న్యూస్**



## సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయండి : ఎమ్మెల్యే గురజాల

**గుడిపాల, మేజర్ న్యూస్:** 26వ తేదీ నుండి నిర్వహించే తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసే విజయవంతం చేయాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. ఆదివారం పల్లె పండుగలో భాగంగా ఆయన టిడిపి శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 100 రూపాయలతో పార్టీ సభ్యత్వం నమోదు చేసుకుని 5 లక్షల వరకూ ప్రమాద భీమా ప్రయోజనాలను , మట్టి ఖర్చులకి తక్షణ సాయంగా క్రింద 10వేల రూపాయలను పొందవచ్చన్నారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమం చేపడుతున్న పార్టీ దేశంలో ఎక్కడా లేదని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మీడియా సమావేశంలో తెలిపారు.



## నేడు మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని తిరుపతి పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్‌కార్డును జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచి ఇవ్వాలని ఆయన తెలిపారు.

## త్వరలో బలిజ భవన్ నిర్మాణం పూర్తి చేస్తాం

**- బలిజ హక్కు సంరక్షణ సమితి వెల్లడి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే మన్నూరు వెంకటరమణ బలిజల కోసం అప్పటి ప్రభుత్వం నుంచి కేటాయించిన స్థలంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆధ్వర్యంలో త్వరలో బలిజ భవన్ నిర్మాణ పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామని ఆంధ్ర రాష్ట్ర బలిజ హక్కు సంరక్షణ సమితి సభ్యులు అడ్వకేట్ శరణకుమార్, యెండమూరి నాగేంద్ర బాబు తెలిపారు. డియర్ మహల్ రోడ్ లోని రాష్ట్ర బలిజ సంరక్షణ సమితి కార్యాలయంలో ఆదివారం బలిజ సమైక్య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలిజ అభ్యున్నతకై అందరం కలిసి కలిసికట్టుగా భవన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. భవనం నిర్మాణానికి అందరం కలిసి కార్యచరణ రూపొందించుకొని ముందుకెళ్తామన్నారు. బలిజ హక్కును ఏ విధంగా సంరక్షించుకోవాలో రానున్న సంవత్సర కాలంలో ఆ విధమైన కార్యక్రమాలు రూపొందించుకుని ముందుకు వెళ్తామన్నారు. బాలిజ భవన్ శంకుస్థాపనకు రాష్ట్రంలోని బలిజ ప్రముఖులను ఆహ్వానిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బలిజ హక్కు సంరక్షణ సమితి నాయకులు వి చంద్రమౌళి ఎం హరి రాయల్ పి ఉమాపతి ఎన్. హెచ్. తేజ రాయల్ పాల్గొన్నారు.





## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

**- కలెక్టర్ సుమిత్ కుమార్**


**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** చిత్తూరు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

## ఇది మంచి ప్రభుత్వం-ఎమ్మెల్యే థామస్

**- అందరి సహకారంతో అభివృద్ధి పనులు**

**- అన్ని గ్రామాలకు సిమెంట్ రోడ్లు**

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ఇది మంచి ప్రభుత్వం అని గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ ఉద్ఘాటించారు. మండలంలోని తెల్ల గుండ్లపల్లి హెచ్ డబ్ల్యు,ఆడారెడ్డిపల్లి గ్రామాల్లో ఆదివారం పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా సిమెంట్ రోడ్లకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అక్కడే ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా అవసరాలను గుర్తించి నియోజకవర్గాలకు నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో పలు గ్రామాలు రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, దీనిని గ్రహించి రోడ్లను అభివృద్ధి పరచడానికి సిమెంట్ రోడ్లకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం గ్రామాల్లో కనీస అవసరాలను సైతం తీర్చలేని స్థితిలో ఉండేదని, రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టగానే గ్రామాలకు రోడ్ల నిర్మాణాలపై దృష్టి సారించి నిధులు మంజూరు చేసిందన్నారు. గ్రామాల అభివృద్ధికి అందరి సహకారంతో అభివృద్ధి పరచడానికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాలతో పాటు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని అన్నారు. దీనికి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. గ్రామాల్లో తలెత్తే సమస్యలను ప్రజలు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్న తమ ధ్యేయానికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుశాల కిషన్ చంద్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, ఎంపీడీవో అమర్నాథ్, ఈఓ పిఆర్‌డి పురుషోత్తం, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, బిజెపి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పాముల శేషాద్రి కుమార్, జనసేన నాయకులు పాల్గొన్నారు.





# పేదలకు ఫల సరుకులు పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేదలకు ఫలసరు కుల పంపిణీ చేశారు. ఆదివారం గూడూరు డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ నందు డాక్టర్ సిఆర్ రెడ్డి ఆసరా పథకం ద్వారా డాక్టర్ జ నార్దన్ రెడ్డి డాక్టర్ రోహిణి దా తృత్వంతో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్దన్ రెడ్డి శ్రీకిరెడ్డి మధుసుధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పేట వెంకటకృష్ణారెడ్డి, కొత్తపల్లి సనత్ కుమార్ రెడ్డి, మండి శ్రీనివాసుల రెడ్డి, బండి ధనంజయ రెడ్డి, దశరథ రామిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, మూలి హరినాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని డిఎం పురం క్రాస్ రోడ్డు గోపిశెట్టిపల్లి గ్రామ సమీపంలో పంట పొలాల్లో వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కింద ఉన్న జిమ్మీ పైన ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉందని సమాచారం తెలియడంతో కార్వేటిన ఎస్సై రాజ కుమార్ తమ సిబ్బందితో వెళ్లి పరిశీలించగా వ్యక్తి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు నాలుగు నుంచి ఐదు రోజుల క్రితం ట్రాన్స్ఫార్మర్ వద్ద ఉన్న ఏపీ స్విచ్ స్విచ్ ఆఫ్ చేస్తున్నట్లుగా ఉంది కరెంట్ షాక్ గురై చనిపోయినట్లు కనిపిస్తుంది. శవం శవం పై బ్లూ కలర్ గళ్ళు లుంగి పాచి కలర్ కట్ బనియన్ ఎరుపు తెలుపు గీతలు కలిగిన టవలు ఉంది. శరీరం మొత్తం కుళ్ళిన స్థితిలో ఉంది ముఖమంతా పురుగులు పట్టి ఉంది. సదరు గుర్తు తెలియనిచవంగా గుర్తించి చనిపోయిన వ్యక్తి సుమారు 38 వయసు ఉండచ్చు అన్నారు వివరాలకు స్థానిక ఎస్ఐ 9440900690 సంప్రదించాలన్నారు.

# అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉద యం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యే క పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆల యం వద్ద రాహుకాలం పూజలు, కుంకు మార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

# మండలంలో 22న నుంచి గ్రామసభలు

**వాకాడు, మేజర్ న్యూస్:** మండలంలోని మొత్తం 42 రెవెన్యూ గ్రామాలలో రీ సర్వే జరిగిన 16 రెవెన్యూ గ్రామాలలో వచ్చిన సమస్యల పరిష్కారం కొరకు అక్టోబర్ 22 తేదీ నుంచి నుంచి నవంబర్ నెల 14 వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని వాకాడు తహసీల్దార్ రామయ్య తెలిపారు. మండల పరిధిలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

## ముగ్గరికి తీవ్రగాయాలు.. ఒకరి పరిస్థితి విషమం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని బీంగానపల్లి శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ వద్ద ద్విచక్ర వాహనంలో వెళ్తున్న ముగ్గురిని ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. భగత్ సింగ్ కాలనీకి చెందిన ధనుష్(18) మనీష్(17) ప్రవీణ్ కుమార్(18) లు ద్విచక్ర వాహనములు వెళ్తుండగా వారిని కాంట్రాక్ట్ ఆర్టీసీ బస్సు ఢీకొన్నది వారిని పుంగనూరులోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ధనుష్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాఆస్పత్రికి తరలించారు.

# మూడు రోజులపాటు విద్యుత్ అంతరాయం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** విద్యుత్తు శాఖ పలమనేరు వారి ఆదేశాల మేరకు 220 కెవి మహాదేవ మంగళం పలమనేరు లైన్లో మరమ్మతుల నేటినుండి (సోమవారం) 06:00గంటల నుండి 23.10.2024 సాయంత్రం 06.00 గంటలవరుకు, పలమనేరు, బైరెడ్డిపల్లె, కోట, శాంతీపురం ,కుప్పం మండల పరిసరాలలో అత్యవసర సమయంలో మాత్రం విద్యుత్ అంతరాయం ఉండచ్చు ఉండకపోవచ్చు. ప్రజలు సహకరించాలని పలమనేరు ఏడిఈ తెలిపారు.

# ఏపీ సీడ్స్ ప్రైవేట్ టెండర్లను నిలిపివేయండి

## - ఏఐఏకెఎస్ జాతీయ కార్యదర్శి పీవీ సుందరరామరాజు

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగానికి తలమానికంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ను పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని. లక్షలాది టన్నులు విత్తనాలను ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉన్న ప్రాసెసింగ్ యూనిట్లను మూతలు వేసి. ప్రైవేటు విత్తన దారులకు ద్వారాలు తెరవటం నకిలీ విత్తనాలుతో ప్రైవేటు విత్తన దారులు వ్యవసాయ రంగాన్ని. రైతులను గందరగోళ పరుస్తున్నారని, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఏర్పాటు నుండి ఎగుమతులు దిగుమతులు నిర్వహిస్తున్న హమాలీలకు చట్టబద్ధత కల్పించకుండా కనీస వేతనాలు కూడా వర్తింపు చేయకుండా. ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారి పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వారి ముఠా కూలి రేట్లు పెంపుదల చేయవలసి ఉండగా అధికారులు ఎగుమతులు దిగుమతులకు ప్రైవేటు టెండర్లను ప్రవేశపెట్టడం ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకువచ్చి అధికారులతో మాట్లాడించిన లెక్కచేయకుండా వ్యవహరించడం జరుగుతున్నది. టెండర్లను ముఠా కార్మికులకు కాకుండా ఏపీ సీడ్స్ కార్పొరేషన్ అధికారులకు టెండర్ల ద్వారా ఎంపిక చేస్తే. ముఠా కార్మికులు కష్టసుఖాలు తెలుస్తాయని బాధ్యతరాహిత్యమైన ఏపీ సీడ్స్ కొద్ది మంది అధికారుల దురుసు ప్రవర్తన పై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని. ఏపీ సీడ్స్ కార్పొరేషన్ అభివృద్ధి పథంలో నడిపించి. ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయడం ద్వారా వ్యవసాయ రంగానికి మేలు చేయాలని. ఏపీ సీడ్స్ హమాలీలకు చట్టబద్ధత కల్పించాలని అన్నారు. శ్రీకాళహస్తి ఏపీ కార్పొరేషన్ లో ఏపీ సీడ్స్ కార్పొరేషన్ హమాలీ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి సదస్సు 2024 అక్టోబర్ 20 వతేదీ ఉదయం 10 గంటలకు యూనియన్ అధ్యక్షులు నంబాకు ఈశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ఏపీ సీడ్స్ లో ప్రైవేట్ టెండర్లను వెంటనే విరమింపజేయాలని. ఖాళీగా ఉన్న ప్రాసెసింగ్ యూనిట్ల ను తెరిచి రైతులకు వ్యవసాయ రంగానికి అనుకూలంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, హమాలీలకు చట్టబద్ధ పని భద్రత. కనీస వేతనాలు అమలు జరపాలని సదస్సులో పాల్గొన్న టియుసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేవీ నరసింహమూర్తి, టియుసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు, టియుసిసి మాజీ ప్రధాన కార్యదర్శి టి రామచంద్రయ్య, టియుసిసి కార్యదర్శి గౌరీ, యూనియన్ నాయకులు పోలి గురవయ్య, కే,హరిబాబు ప్రసంగించారు. శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ముఠా కార్మికులు ఈ సదస్సులో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏపీ సీడ్స్ కార్పొరేషన్ హమాలీ ఫెడరేషన్ టి యుసిసి పేరుని ప్రకటించడం జరిగింది.





# గ్రామాలను అబివృద్ధి బాట పట్టించడానికే పల్లె పండుగ

## - సర్పంచ్ విజయరామరెడ్డి

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కెనుమాకులపల్లి ఎంకేపురం మఠం పంచాయతీలలో పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహించారు. ఇందుకు తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం తలపెట్టిన పల్లెపండుగ కార్యక్రమం గ్రామగ్రామాన వేడుకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులతో కలసి ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ కింద



పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ విజయరామరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణా ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు కూటమిప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.4500 కోట్లను అభివృద్ధి పనులకు కేటాయించిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవనకల్యాణ్ గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని నియోజకవర్గంలో అభివృద్ధి కేటాయించిన నిధుల కంటే కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి మూడు రెట్లు నిధులు కేటాయించారాన్నారు గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని అలాంటి గ్రామాలను ఎన్డీఏ ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు ఈ పల్లె పండుగ మండలంలో చివరి రోజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ్ ప్రధాన చలపతి స్వామి కార్యదర్శి పి వి నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్ ఉయ్యాల జయరామ్ రెడ్డి కేను మాకులపల్లి సర్పంచ్ ఏ విజయం శివ, అనసూయ, మరియు స్థానిక టిడిపి నేతలు కార్యకర్తలు అధికారులు ఎంపీడీవో కుమార్ ఏపీఓ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మెకానిక్స్‌కి ఈఎస్ఐ వైద్య సదుపాయం : ఆవుల మునిరెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నిరంతరం వృత్తిలో శ్రమిస్తున్న మెకానిక్స్‌తో పాటు వారి కుటుంబ సభ్యులందరికీ ఈఎస్ఐ వైద్య సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తామని, ఈ మేరకు ఈఎస్ఐ అధికారులు కలిసి కార్యచరణ రూపొందించినట్లు తిరుపతి టూ వీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి తెలిపారు. గాంధీభవన్ ఆవరణలో ఆదివారం తిరుపతి టూ వీలర్స్ మెకానిక్స్



అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెకానిక్ కార్మికుల సంక్షేమ కోసం అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. మెకానిక్ లందరూ ప్రస్తుతం సమాజంలో ఆవిష్కృతమవుతున్న ఆధునిక టెక్నాలజీతో మార్కెట్లోకి వస్తున్న వాహనాల పట్ల అవగాహన కలిగి ఉండటంతో పాటు, వృత్తిలో మరింత మెలకువలు అలవర్చుకొని రాణించాలన్నారు. అందుకు అసోసియేషన్ ప్రత్యేక కార్యక్రమాలతో మెకానిక్ లకు ఆధునిక టెక్నాలజీ లో నైపుణ్యతను పెంచే దశగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ వృత్తిలో రాణించడంతోపాటు అసోసియేషన్‌కు సహకారం అందించి సంఘ బలోపేతానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వారం రోజుల్లో రానున్న దీపావళి పండుగను పురస్కరించుకొని మెకానిక్ కార్మికులు పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మెకానిక్ సభ్యులందరికీ టపాకాయలు, స్వీటు బాక్సులు అందించి అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు లక్ష్మణరావు, ప్రభు, గురు ఆచారి, జలంధర్, బాబు, కేశవ, మెకానికులు పాల్గొన్నారు.

## కవి, రచయిత జుజ్జూరి వేణుకు మలిశెట్టి సీతారామ్ స్మారక సాహితీ పురస్కారం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** నగదు బహుమతి రూ.10వేలు ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెం మండలం పుట్లగుట్ట గూడెంకు చెందిన కవి కథా రచయిత జుజ్జూరి వేణు (కలం పేరు 'బహుశా' వేణుగోపాల్) వారికి శ్రీ మలిశెట్టి సీతారామ్ స్మారక సాహితీ పురస్కారం 2024 ప్రకటించడమైనది.వారికి విజయ వాడలో నవంబర్లో జరగనున్న సభలో పురస్కారంతోపాటు 10వేలు నగదు అందజేయనున్నట్టు ఎమ్మెస్సార్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు మలిశెట్టి శ్యాం ప్రసాద్ తెలిపారు. వారు ఇది వరకే పొందిన అవార్డులు బహుమతుల వివరాలు:పాలపిట్ట దీపావళి (2021) సంచిక పోటీలో 'ఎద్దుగిట్టలు'కథకు ప్రథమ బహుమతి 'పానీ'కథకు ఆంధ్రప్రదేశ్ అరసం యువకథాపురస్కారం 2021 'బహుశా'కవితా సంపుటికి పల్లా జాతీయ కవితా పురస్కారం 2021 'ఆల్టర్ ఈగో'కథా సంపుటికి వేదగిరి రాంబాబు కథానికా పురస్కారం 2022 విశాలక్షిమాస పత్రిక నిర్వహించిన సముద్రం కథల పోటీలో మొదటి బహుమతి 2024 న్యాయ నిర్ణేతలుగా పలమనేరు రచయితల సంఘం డి.కుమార స్వామి రెడ్డి. యుగంధర్ బాబు, వెంకటకృష్ణ,జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, ఎం.వి రామిరెడ్డి, వంగాల సంపత్ రెడ్డి, ఈతకోట సుబ్బారావు వ్యవహరించారు.

## లద్దిగం చెరువులో ఇసుకను అడ్డుకున్న గ్రామస్తులు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని లద్దిగం చెరువులో ఇసుకరిచ్ లో ఇసుక తీయకుండా అడ్డుకున్న గ్రామస్తులు.గత రెండన్నర నెలనుండి ఇసుక తీస్తున్నారని,ఈ చెరువు ఆయకట్టు క్రింద దాదాపు ఏడుగ్రామాల రైతులు ఉన్నారని, చెరువు విస్తీర్ణం 780 ఎకరాలు ఉందని,వ్యవసాయమే జీవనాధా రంగా బతుకుతున్నామని, ఈ చెరువులో నాలుగురిచ్ లు తీశారని, ఒక్కొక్క రిచ్ పదిమట్లు లోతు తీశారని,వచ్చిన వర్షపు నీరు మొత్తం అందులోనే పోతున్నాయి.పొరపాటున అందులో పశువులు గాని,మనుషులు గాని పడితే అంతే పరిస్థితి, ఆయకట్టులో వరిమళ్ళు మొత్తం పొట్టకర్రపై అనగా గొలక స్టేజిలో ఉంది. ఇలాంటప్పుడే నీరు ఎక్కువ అవసరం ఉంటుంది. వర్షం పడితేనే నీరు లేకుంటే లేదు. ఒక్కొక్క ట్రాక్టర్ రెండువేలు, టిప్పర్ పద్నాలుగువేలుఅమ్ముతున్నారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి, తాహశిల్దార్ తక్షణ చర్యలు చేపట్టాలి. లేకపోతే దర్నాచేయవలసి ఉంటుందని రైతులు అన్నారు.

## ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పల్లె పండుగ కార్యక్రమం పుంగనూరు నియోజక వర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి సూచనల మేరకు మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి(చిట్టి) ఆద్వర్యంలో మండలంలోని చారాల,పెద్దూరు, సింగిరిగుంట, పరికిదొన, తెళ్ళనీళ్ళ పల్లి గ్రామాలలో అంగరంగ వైభవంగా జరిగాయి.గ్రామాలలో సిమెంటు రోడ్లు,పలు అభివృద్ధి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కృష్ణవేణి, తాహశిల్దార్ హనుమంతు, ఏ.పి.ఓ శ్రీనివాసులు, వ్యవసాయ అధికారిణి జ్యోతి, ఏ.పి.యం. సుబ్రమణ్యం, యువనాయకులు ప్రదీప్ రాజు,ఆవుల రామచంద్ర, గిరిరాజు, ఆవుల పవన్ కుమార్, విజయభాస్కర్ రెడ్డి, పంజాణిపల్లి బాబునాయుడు, పృథ్వీ, మంజునాథ్, బీర్జేపల్లి చిన్నరెడ్డెప్ప, జంగాలపల్లి మధుసూదన్, రమణారెడ్డి, చౌడగానిపల్లి వెంకటప్ప,కురప్పల్లి వీరప్ప తెలుగుదేశం పార్టి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్లు నిర్మాణం

## - తెలుగుదేశం నేత రెడ్డి వారి గురవారెడ్డి



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలం మాధవ మాల గ్రామ పంచాయతీ నుండి గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 13 326 గ్రామపంచాయతీలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఒకేసారి రాష్ట్రంలో 13, 326 గ్రామ పంచాయతీల్లో ఎన్ ఆర్ జి ఎస్ మెటీరియల్ కాంపోనెంట్ నిధులు 4500 కోట్లతో 3000 కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు 500 కిలోమీటర్లు తారు రోడ్డు నిర్మించడం జరుగుతుంది. సిమెంట్ డ్రైన్లు రాష్ట్రంలో ప్రజలకు అవసరమైనటువంటి అన్ని కార్యక్రమాలను అభివృద్ధికి పెద్దపీట వేసే విధంగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో అమలు చేయడం గర్వకారణం అన్నారు. కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సుండి గ్రామం కొచ్చే రోడ్డును మండల జనరల్ ఫండ్స్ ద్వారా మెరుగుపరచడం జరిగింది. త్వరలో తారు రోడ్డుగా నిర్మించే బాధ్యత ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది అన్నారు. గతంలో 2014 నుండి 19వరకు తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో లోకేష్ మంత్రిగా వారి సారధ్యంలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులు ద్వారా 25 వేలకు కిలోమీటర్లు సిసి రోడ్లు వేసిన ఘనత అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారికి లోకేష్ కి దక్కుతుంది అని అన్నారు. అదేవిధంగా నివేజక వర్గంలో అప్పటి శాసన సభ్యులు మంత్రి గోపాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వందలాది కిలోమీటర్లు సిసి రోడ్లను నిర్మించింది తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు. గత 19. 24 మధ్య ప్రభుత్వంలో ఉన్న వైసిపి పార్టీ గ్రామాల్లో అభివృద్ధిని పూర్తిగా విస్మరించింది దానికి నిదర్శనమే బండారుపల్లి మెయిన్ రోడ్డు అన్నారు ఈరోజు ప్రభుత్వం లోకి వచ్చిన వెంటనే మెయిన్ రోడ్డు కూడా కోటి రూపాయలు నిధులను ప్రతిపాదించి ప్రభుత్వానికి పంపడం జరిగింది అన్నారు. అభివృద్ధి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఎన్ఆర్ జి ఎస్ మెటీరియల్ కాంపోనెంట్ నిధులను కూడా నిర్వీర్యం చేశారు అదేవిధంగా స్థానిక సంస్థలకు వచ్చినటువంటి ఎనిమిది వేల కోట్ల రూపాయలు నిధులను పక్కదారి పట్టించి తమ స్వార్ధ ప్రయోజనాలకు వాడుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి వారి శాసనసభ్యులు అని ఈరోజు ప్రజలందరికీ గుర్తు చేస్తున్నామన్నారు. గతంలో 2004 వరకు ఉమ్మడి రాష్ట్రంలో పరిపాలన సాగించిన చంద్రబాబు జన్మభూమి స్ఫూర్తిదాతగా ఉండి పేద ప్రజల కష్టాలు నష్టాలు తెలుసుకోవడం కోసం అధికారులు నాయకులను మీ వద్దకే పంపి మీ యొక్క అభివృద్ధికి సంక్షేమం కోసం పాటుపడ్డటువంటి అభివృద్ధి సంక్షేమ ప్రభుత్వాన్ని నడిపిన నాయకుడు చంద్రబాబునాయుడు అన్నారు. పేద ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని ఆశీర్వదించాల్సిన బాధ్యత ప్రజల మీద ఉందని తెలియపరుస్తున్నామన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నటువంటి సమయంలో ఇచ్చినటువంటి ప్రజలకి హామీలను అమలు చేసే దాంట్లో భాగంగా ఒకపక్క సంక్షేమం మరోపక్క అభివృద్ధిని సమ పాలలో అందించే బాధ్యత కూటమీ ప్రభుత్వానిది సమర్ధవంతమైన పరిపాలన దక్షుడైన అనుభవజ్ఞుడైన ముందుచూపు ఉన్నటువంటి ఒక దార్శనికుడు చంద్రబాబు నాయుడుకి సాధ్య అన్నారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా ప్రజల వద్దకే ప్రభుత్వ అధికారుల నాయకులను పంపి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే ప్రభుత్వం కూట మీ ప్రభుత్వం అటువంటి ప్రభుత్వాన్ని ప్రజ లంతా కూడా ఆశీర్వదించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నైనర్ పున్నారావు. పార్టీ సీనియర్ నాయకులు చంద్రా రెడ్డి. గ్రామ పార్టీ అధ్యక్షులు రవి నాయుడు. నాయకులు కరీముల్లా. కన్నప్ప రెడ్డి. గురువారెడ్డి. రామచంద్రారెడ్డి. మండల పార్టీ నాయకులు. మండల స్థాయి అధికారులు. సచివాలయ సిబ్బంది. తదితరులు గ్రామస్తులు. మహిళలు పాల్గొన్నారు.



## ప్రత్యేక అలంకరణలో వైష్ణవి దేవి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయంలో ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు.అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయంలోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు.అశేష సంఖ్య లో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఆమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## మేదర కులస్తులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా పనిముట్లు అందజేయాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** కలెక్టర్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ సమావేశంనిర్వహించారు. ఈ కార్యక్రమంలోఈ.డి శ్రీదేవిని మర్యా దపూర్వకంగా కలసి మన జిల్లాలలో మేదర కులవృత్తి గురించి కులస్తులు బాగుండాలని బీసీ కార్పొరేషన్ ద్వారా మనకు రావలసిన పథకాల గురించి చెప్పడం జరిగిందన్నారు. అలాగే తిరుమల కొండపైన బట్టలు సరఫరా చేయటానికి అవకాశం కల్పించాలని కోరడం జరిగినది. గతంలో బుట్టలో లడ్డూలు పెట్టి స్వామివారికి సమర్పించేవారన్నారు. పట్టు పరిశ్రమలో తట్టలు చంద్రికలు రైతరంగానికి కావలసిన వస్తువులు తయారుచేసి అందించే వారని చెప్పడం జరిగినది. మన మేదర కులానికి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా రావలసిన పనిముట్లు మిషిన్ ఈ సంవత్సరం సబ్సిడీ ద్వారా ఇవ్వాలని ఆమెను కోరారు.ఈ కార్యక్రమంలో అన్ని కులాలతో పాటు మన కులాన్ని కూడా గుర్తించి సబ్సిడీ రుణాలను బ్యాంకుల ద్వారా కాకుండా నేరుగా ఖాతాల్లో వచ్చేటట్లు చేయాలని అడగడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో 30 కులాలతో పాటు జిల్లా మేదర సంఘం అధ్యక్షుడు వూటు కోటవెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



# 11 రోజుల పాటు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

అందుకోసం దేశ సరిహద్దులు మొదలుకొని దేశ అంతర్గతంగా శాంతిభద్రతల పరిరక్షణ వరకు పోలీసుల పాత్ర చాలా కీలకమైనది. పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సమాజ అభ్యున్నతి కోసం పోరాడుతున్నారు. విధి నిర్వహణలో అమరులైన వారందరి యొక్క త్యాగాలను స్మరించుకుంటూ వారి పేర్లను మననం చేసుకోవడం మన బాధ్యత అన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ ఎంతో అవసరమని అందుకోసం ప్రజలందరూ చట్టాన్ని అనుసరించి, మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలు 21.10.2024వ తేది పోలీసు అమరవీరుల సంస్మరణ దినం - స్మృతి పెరేడ్ - ముఖ్యంగా అసాంఘిక శక్తులతో పోరాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణ చేస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలను, స్ఫూర్తిదాయక సేవలను స్మరించుకుంటూ నేటి ఉదయం 7:30 గంటలకు తిరుపతి పోలీస్ పెరేడ్ మైదానం నందు పోలీసు అమరవీరుల స్మారక స్థూపం వద్ద స్మృతి పెరేడ్ ద్వారా ఘనంగా నివాళులు అర్పించి, వారి యొక్క పేర్లను మననం చేసుకుని, వారి కుటుంబ సభ్యులను సన్మానించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు, ప్రముఖులు పాల్గొంటారు. 22.10.2024 30.10.2024 - అమరవీరుల కుటుంబ సభ్యులను పరామర్శించడం పోలీస్ అధికారులు అమరవీరుల యొక్క గ్రామాలు/పట్టణాలలో పర్యటించి, అమరవీరులు యొక్క ధైర్య సాహసాలను, త్యాగనిరతిని స్థానికులకు తెలియజేస్తూ స్థానిక పోలీస్ స్టేషన్లో వారి యొక్క ఫోటోలను పెట్టి నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. ౖ అమరవీరుల స్వస్థలంలో ఏదైనా పాఠశాలకు/ రోడ్డుకు వారి యొక్క పేరును పెట్టే ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. అమరవీరులు చదువుకున్న స్కూలు/ కాలేజీలలో వారి ఫోటోలను ప్రదర్శించి, పిల్లలలో స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేస్తామన్నారు. పోలీసులు యొక్క ధైర్య సాహసాలను తెలియజేసే సినిమాలను, షార్ట్ ఫిలిం లను, వీడియోలను ప్రచార మాధ్యమాలలో బాగా ప్రచారం చేయిస్తామన్నారు. 24.10.2024 నుండి 27.10.2024 వరకు వ్యాసరచన పోటీలు, బృంద చర్చలు పోటీలు నిర్వహణ. పాఠశాల/ కళాశాలలో విద్యార్థులతో అనే విషయంపై వ్యాసరచన పోటీలు, బృంద చర్చలు పోటీలు నిర్వహణ.. పోలీసుల యొక్క పిల్లలు, పోలీసులతో అనే విషయంపై వ్యాసరచన పోటీలు, బృంద చర్చలు పోటీలు నిర్వహిస్తామన్నారు. 26.10.2024 27.10.2024 - ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ పోలీసుల యొక్క పోరాట వాహనాలు, బాంబు డిస్పోజల్ట్ ఎక్విప్మెంట్, మొదలగు విషయాలపై పోలీస్ పెరేడ్ మైదానం నందు ప్రదర్శన ఏర్పాటు చేసి విద్యార్థులకు పరిచయం చేస్తూ వారికి పోలీసు శాఖపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. 28.10.2024 - మెడికల్ క్యాంపు మరియు రక్తదాన శిబిరాలు స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో, జిల్లావ్యాప్తంగా అన్ని సబ్ డివిజన్లలో నిర్వహిస్తామన్నారు. 29.10.2024- సెమినార్లు, ఉపన్యాసాలు ప్రముఖ పోలీసుల త్యాగాలపై పాఠశాల కళాశాలలో విద్యార్థులతో సెమినార్లు ఉపన్యాస పోటీలు నిర్వహిస్తామన్నారు. 30.10.2024 - పోలీస్ అమరవీరులను స్ఫూర్తిగా తీసుకుని ప్రత్యేక విజయాలు సాధించిన వారి సోదరీ సోదరులను సన్మానించడం జరుగుతుంద న్నారు. 31.10.2024 - జాతీయ ఐక్యత పరుగు పందెం పోలీస్ అమర వీరులకు సంఘీభావం తెలియజేస్తూ ఎస్వీ యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద జాతీయ ఐక్యత పరుగు పందెం (ఉదయం). క్యాండిల్ ర్యాలీ (సాయంత్రం). జాతీయ ఐక్యత దినోత్సవం వేడుకలు నిర్వహణ (స్థానిక పోలీస్ పెరేడ్ మైదానం వద్ద) ఈ వ్యాసరచన పోటీలు, సెమినార్లు ఉపన్యాసాలు బృంద చర్చలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన అభ్యర్థులను గుర్తించి ప్రోత్సాహకంగా ప్రశంసా పత్రాలు మరియు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటరావు పరిపాలన మరియు ఎస్బి డి.ఎస్.పి గిరిధర వారు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తికి హైడ్రా లాంటి వ్యవస్థను తెస్తాం

### ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వం హయాంలో జరిగిన అక్రమ నిర్మాణాలు తొలగింపునకు హైడ్రాను తీసుకొస్తా మని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో భూకబ్జాలు అన్నిటికీ విముక్తి కల్పిస్తామన్నారు. స్థానికులకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో దర్శనలుకు ఎలాంటి ఇబ్బంది లేదని దర్శనానికి వెళ్లేవారు ఆధార్ కార్డు తీసుకెళ్లాలని కోరారు. ప్రతి సోమవారం ఒక్కొక్క మండలంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తూ ప్రజలు వద్దకే పాలన తీసుకొస్తామని ఎమ్మెల్యే అన్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో స్థానికులకు దర్శనాలు కోసం



ఆధార్ కార్డు స్లిప్ విధానం ఈఓ తీసుకున్న నిర్ణయం అని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. స్థానికులు ఫిర్యాదు మేరకు ఈవోతో చర్చించామని స్థానికులకు ఎలాంటి స్లిప్పులు అవసరం లేదని. స్థానికులకు కేటాయించిన సమయంలో ఆధార్ కార్డు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. దళారీలు నియంత్రణకోసమే ఆధార్ కార్డు తీసుకురమ్మంటున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కుంభకోణాలను ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పైన వారి అనుచరులు సాగించిన భూదందాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీకాళహస్తీలను హైడ్రావ్యవస్థను తీసుకువచ్చి అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అబద్ధాలకు గురైన భూమికి విముక్తి కల్పిస్తామన్నారు. ప్రతి సోమవారం నియోజకవర్గంలోని ఒక్కొక్క మండలంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సోమవారం తొట్టంబేడు మండల కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చేస్తామన్నారు.

## ఘనంగా రాజారెడ్డి జన్మదిన వేడుకలు


**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆ పార్టీకి సంబంధించిన నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అలాగే రుయా హాస్పిటల్ వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు కలసి రాజారెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. కార్యకర్తలు అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యాపారవేత్తలు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొని రాజారెడ్డికి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# సంకల్ప వరసిద్ధి వినాయక స్వామికి ప్రత్యేక పూజలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వినాయక సాగర్‌లోని సంకల్ప వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. సురేష్ స్వామి మాట్లాడుతూ మనుషుల కష్టాల నుండి గట్టెక్కించేది సంకష్టహర చతుర్థి వ్రతం అని, విఘ్నాలను తొలగించే గణపతికి అత్యంత ప్రీతిపాత్రమైన తిథులలో ప్రధానమైనది చవితితిథిన్నారు. రెండోది సంకష్టహర చతుర్థి.. పౌర్ణమి తరువాత 4వ రోజు వచ్చే చతుర్థి రోజున చేసే వ్రతంను సంకష్టహర చతుర్థి లేదా సంకటహర చతుర్థి వ్రతం అంటారని తెలిపారు. సంకటములను తొలించే సంకట హర చతుర్థి రోజున వినాయక స్వామికి పూజలు నిర్వహించడం వలన అన్ని శుభాలు జరుగుతాయన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొండే చెంగారెడ్డి, టి.సుబ్రహ్మణ్యం రెడ్డి రాజశేఖరరెడ్డి, డిపి ఆనంద్, మురళి, వాసు, వేలూరుపాపిరెడ్డి, కృష్ణయ్య, నాద మునిరెడ్డి, విజయలక్ష్మి, శాంతి వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని
కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు,
4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం,
4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు
(బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 6301107116


# నేడు ఎమ్మెల్యే విజయశ్రీ పర్యటన

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** పంచాయతీ అభివృద్దే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పల్లె పండుగ పంచాయతీ వారత్సోవాలు కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయ్ శ్రీ నేడు పెళ్లకూరు మండలంలోని శిరసనంబేడు, చెన్నప్ప నాయుడుపేట, చెంబేడు, నందిమాల, అర్ధమాల పునాబాక పంచాయతీలో పర్యటిస్తారని తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ పల్లెపండుగ పంచాయతీ వారతోత్సవాలు కార్యక్రమం ఉదయం 10గంటలకు శిరసనంబేడులో ప్రారంభమై పునబాకలో సాయంత్రం ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం హాజరువుతారని తెలిపారు. మండలంలోని వివిధ హెూదాల్లో ఉన్న కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

